Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue):44, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) మంగళవారం, 06-08-2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# కలెక్టర్ల సదస్సు రాష్ట్ర అభివృద్ధికి నాంది కావాలి

**రాజధాని వార్తలు, అమరావతి:** గత ప్రభుత్వ కలెక్టర్ల సదస్సు ద్వారా ప్రజా వేదిక కూల్చి విధ్వంస పాలనకు నాంది పలికారు

- నేటి కలెక్టర్ల సదస్సు రాష్ట్ర అభివృద్ధికి నాంది కావాలి
- ప్రతి నెల 1వ తేదీన 'పేదల సేవలో' కార్యక్రమంతో అధికారులు ప్రజలతో మమేకమవ్వాలి
- రాష్ట్రం కోసం అక్టోబర్ 2న విజన్ డ్యాక్యుమెంట్ విడుదల చేస్తాం
- రాష్ట్రంలో ఎంతో సమర్థులైన అధికారులు ఉన్నారు..కానీ గత 5 ఏళ్లలో అంతా నిర్వీర్యం అయ్యారు
- గత ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాలతో రాష్ట్ర బ్రాండ్ దెబ్బతింది...మళ్లీ ఏపీ బ్రాండ్ నిలబెట్టుకోవాల్సి ఉంది
- ఐఏఎస్ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లాలి.....మానవీయ కోణంలో స్పందించాలి
- ఎమ్మెల్యేలు,మంత్రులు చెప్పేది అధికారులు వినాలి....వారి ఆలోచనలు అమలు చేయాలి
- ప్రభుత్వం పై ఫేక్ ప్రచారాన్ని అధికారులు కూడా తిప్పి కొట్టాలి
- అధికారులు, శాఖలు సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా మంచిని చెప్పాలి....తప్పుడు ప్రచారానికి కౌంటర్ ఇవ్వాలి
- జిల్లా స్థాయిలో కూడా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలి...100 రోజుల్లో మార్పు కనిపించాలి
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు:
- ఈరోజు నిర్వహిస్తున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ చారిత్రాత్మకమైనది.
- 1995 నుండి నేను విధిగా కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి దిశానిర్దేశం చేస్తున్నాను.
- ఈరోజు నిర్వహించే కాన్ఫరెన్స్ చరిత్రను తిరగరాయబోతుంది.
- ఐదేళ్ల క్రితం ప్రజా వేదికలో నిర్వహించిన కాన్ఫరెన్స్ తో విధ్వంసానికి శ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం.
- అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలను విధ్వంసం చేశారు
- గత ప్రభుత్వ తీరుతో బ్రాండ్ ఏపీ దెబ్బతిన్నది.
- గత ప్రభుత్వ విధానాలతో అధికారుల మనోభావాలను దెబ్బతీశారు
- మా హయాంలో ఏపీ నుండి వెళ్లిన ఐఏఎస్ ఆఫీసర్లు ఆర్బీఐ గవర్నర్లు అయ్యారు. కేంద్రంలో స్థాయిల్లో ఉన్నారు. వరల్డ్ బ్యాంకు కు వెళ్లారు.
- వ్యవస్థలో ఏదైనా చిన్న తప్పు జరిగితే సరిచేయవచ్చు. మొత్తంగా విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే భారీ కసరత్తు చేయాలి. అహర్నిశలు కష్టపడాలి.
- మనం తీసుకునే నిర్ణయాలు భావితరాలకు ఉపయోగపడాలి
- 1995లో ఆర్థిక సంస్కరణలు రాకముందు భారత్ లో 3 శాతం గ్రోత్ రేట్ ఉంది. సంస్కరణల అనంతరం కాంపిటేటివ్ గ్రోత్ వచ్చింది.
- 2047 కి ప్రపంచంలో భారత దేశం నెంబర్ 1 ఎకానమీగా ఉంటుంది
- 2029లో 3వ లార్జెస్ట్ ఎకానమీకి మనం రీచ్ అవుతాం
- రాష్ట్రానికి హిస్టారికల్ అడ్వాంటేజెస్ చాలా ఉన్నాయి
- గతంలో 9 ఏళ్లలో బెస్ట్ ఎకో సిస్టం తీసుకువచ్చాం. అనంతరం వచ్చిన పాలకులు దాన్ని విధ్వంసం చేయలేదు. కాబట్టే అభివృద్ధి కొనసాగింది. కానీ ఏపీలో మాత్రం అలా చేయకపోవడం వల్ల రాష్ట్రం వెనక్కి వెళ్లింది.
- ప్రపంచంలో అత్యధిక పర్ కాపిటా ఇన్ కమ్ ఇండియాది.
- మేం గత ఐదేళ్లలో అన్ని విధాల ఇబ్బందులకు గురయ్యాం.
- ఎప్పుడూ లేని విధంగా ప్రజలు మా కూటమికి చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారు.
- నాడు ఎన్నికల హామీలో ప్రజలు గెలవాలి. ఎన్డీయేకు ఓట్లు వేయాలి అని కోరాం.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం
- ప్రజలు గెలిచారు.. మమ్మల్ని గెలిపించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలంటే చాలా సమస్యలున్నాయి. ఆర్థిక ఇబ్బందులున్నాయి.
- రాష్ట్ర పునర్నిర్మాణానికి ఈరోజు నిర్వహిస్తున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ దిశా నిర్దేశం చేసేదిగా ఉండబోతుంది.
- ఐదేళ్లలో ఒక్క కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టలేదంటే పరిపాలన ఎలా జరిగిందో అర్థం చేసుకోవచ్చు.
- రాబోయే కాలంలో మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టుకుందాం.ఇకపై గంటల తరబడి, రోజుల తరబడి కాన్ఫరెన్స్ ఉండబోదు
- అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉంది
- కొన్ని కీలక శాఖలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయి
- అభివృద్ధితోనే ఆదాయం, ఆదాయం వస్తేనే ప్రజలకు ఖర్చు చేయగలుగుతాం. అభివృద్ధితోనే ప్రజలకు సంతృప్తి ఉంటుంది
- మెరుగైన పాలన అందించడం మా బాధ్యత..దానికి మేం కట్టుబడి ఉంటాం.
- ఐఏఎస్ కావడం ఒక కల. కలెక్టర్ గా పనిచేయడం పెద్ద డ్రీమ్.
- పని చేస్తే అధికారులను ప్రోత్సహిస్తాం. అధికారులు మానవతాదృక్పథంతో పనిచేయాలి
- ఉత్తమ కలెక్టర్ గా తమకు తాము మార్క్ క్రియేట్ చేసుకోవాలి. ఆ లక్ష్యంతో పనిచేయాలి. అదే సంకల్పం బూనాలి. ఆ దిశగా ముందుకు వెళ్లాలి.
- 2014న రాష్ట్ర విభజనతో ఇబ్బందులు వచ్చాయి. 2019లో వచ్చిన అడ్మినిస్ట్రేషన్ తో చాలా నష్టపోయాం.
- ప్రభుత్వం అధికారంలోకి రాగానే 7 శ్వేత పత్రాలు విడుదల చేశాం
- మంచి పరిపాలనతో ప్రజలకు మెరుగైన పాలన, జీవన ప్రమాణాలు అందించాలి.
- మాకు వచ్చిన 5 వేల పిటిషన్లలో సగం ల్యాండ్ కు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. దీన్ని బట్టి విధ్వంసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నా 14 ఏళ్ల కెరీర్ లో ఇంత విధ్వంసం చూడలేదు
- తొలి కేబినెట్ లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. సర్వేను హోల్డ్ లో పెట్టాం.
- సర్వే రాళ్లపై ఫోటో పెట్టుకోవాలనుకోవడం దుర్మార్గమైన ఆలోచన.
- పట్టాదారు పాస్ పుస్తకాలలో ఫోటో పెట్టుకోవడం అన్యాయం. వారసత్వ ఆస్తులపై ఫోటో లు ముద్రించుకోవడం దుర్మార్గం.
- కలెక్టర్లు, అధికారులు సరికొత్త, వినూత్న ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. సంపద సృష్టించాలి.
- మన ప్రభుత్వం సంక్షేమం పై దృష్టిసారిస్తుంది.
- గతంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీ3) తో భిన్నంగా ముందుకువెళ్లాం. విజయం సాధించాం.



- ఇప్పుడు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్(పీ4) మోడల్ తో ముందుకు వెళ్దాం
- ప్రస్తుతం పెన్షన్లపై నెలకు రూ.2,730 కోట్లు, ఏడాదికి 33వేల కోట్లు, ఐదేళ్లకు 1,63, 000 కోట్లు ఖర్చు చేస్తున్నాం.
- గత ప్రభుత్వంలో బటన్ నొక్కడం తప్ప, ప్రజలను పరామర్శించలేదు
- మీటింగ్ లకు బలవంతంగా మనషులను తీసుకొచ్చి ఇబ్బందులు పెట్టారు.
- త్వరలోనే "పేదల సేవలో" అనే కార్యక్రమం క్రింద మనం అనుసంధానం అవుదాం.
- పేదవారిని చూసినప్పుడు మనసు చలించాలి. ఏం చేస్తే పేదరికం పోతుందో ఆలోచించాలి.
- జీరో పావర్టీ అనేది మన ప్రభుత్వ లక్ష్యం
- ఈజ్ ఆఫ్ పబ్లిక్ సర్వీసెస్ రావాలి.
- ప్రజల జీవనప్రమాణాలు మెరుగయ్యేలా చేయాలి
- మానవతా దృక్పథంతో ఆలోచిస్తే సమస్యలకు పరిష్కారం చేయగలం. అలాంటి ఆలోచనకు అధికారులు శ్రీకారం చుట్టాలి
- ప్రభుత్వంలోఎవరూ పెత్తందారి వ్యవస్థలా ప్రవర్తించకూడదు. అసహ్యంగా మాట్లాడకూడదు. అనవసరంగా దూషించవద్దు.
- ప్రతి శనివారం సీఎంవో ఎలా పనిచేస్తుందో రివ్యూ చేసుకుంటున్నాం
- నియంత(డిక్టేటర్) లు అనుకున్నవాళ్లు ఎవరూ మళ్లీ గెలవలేదు.
- ఎవరూ తప్పులు చేయకూడదు.
- ప్రజా ప్రతినిధులు వాస్తవాన్ని మీ దృష్టికి తీసుకువచ్చినప్పుడు సంబంధిత సమస్యలను పరిష్కరించాలి
- నాయకత్వం అంటే ఓనర్ షిప్ గా భావించాలి. ప్రతి ఒక్క అధికారి ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ఓన్ చేసుకోవాలి. సమర్థవంతంగా పనిచేయాలి
- నేను తప్పు చేసినా కరెక్ట్ చేసుకుంటాను. మీరు కూడా కరెక్ట్ చేసుకోవాలి.
- సింపుల్ గవర్నెన్స్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఉండాలి
- నేను పర్యటనలకు వచ్చినప్పుడు చెట్లు నరికేయడం, రదాలు కట్టడం, స్కూలు బంద్ చేయడం, రెడ్ కార్పెట్లు వేయడం ఇలాంటివి చేయకూడదు. సరికాదు.
- ప్రజలకు సేవ చేయడంలో ఎలాంటి అసౌకర్యం కలిగించొద్దు
- ఎమ్మెల్యేలు సైరెన్ వేసుకోవడం వంటివి ప్రజల్లో వ్యతిరేకత కలిగించేవి.
- అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ మోడ్ లో వెళ్లాలి
- విజిబుల్, ఇన్ విజిబుల్ పోలీసింగ్ ఉండాలి
- నాడు 15వేల సీసీ కెమెరాలు రాష్ట్రంలో పెట్టాం
- మారుమూల గ్రామంలో కూర్చొని బెస్ట్ కంపెనీ క్రియేట్ చేసి గ్లోబల్ గా తీసుకెళ్లే పరిస్థితులు వచ్చాయి. టెక్నాలజీ, మంచి నాయకత్వం, చేయగలిగే సత్తా ఉండాలి. ఏదైనా సాధించవచ్చు.
- వర్చువల్ గవర్నెన్స్ రావాలి.
- అధికారులు వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకోవాలి.
- టీసీఎస్ కంపెనీలో ఒక గ్రూప్ ఉంది. అందులో అందరూ ఉంటారు. సమన్వయం చేసుకుంటారు.
- త్వరలో గవర్నమెంట్ కు కూడా ఒక యాప్ తీసుకొస్తాం. అప్పుడే రియల్ టైమ్ లో గవర్నెన్స్ ఇచ్చే అవకాశం వస్తుంది
- మంచిని చెప్పడం, ప్రజలకు మార్గదర్శకత్వం అందించాలి
- ఇన్ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ సిద్ధం చేద్దాం.
- భట్టిప్రోలు ఘటనలో ఒక కార్యకర్త ఎస్ఐ చొక్కా పట్టుకున్నారని కల్పిత కథనం రాశారు. మనం వాస్తవాలు వెల్లడించకపోతే నిజమనుకునే అవకాశం ఉంది.
- తప్పు చేస్తే ఎవరినీ వదిలిపెట్టం
- ఢిల్లీ వెళ్లి ధర్నా చేసి ఏపీలో 36 మందిని చంపామని నినదించారు. నిజంగా అలా జరిగి ఉంటే ఎఫ్ఐఆర్ లు ఇవ్వాలి. కానీ ఎఫ్ఐఆర్ ఇవ్వమంటే ఎందుకు ఇవ్వడం లేదు? ఆధారాలుంటే చూపించాలి. ప్రభుత్వంపై ఇలా వ్యతిరేకత సృష్టించే ప్రయత్నం చేస్తారు.. జాగ్రత్తగా ఉండాలి.కష్టపడి పనిచేస్తే ఆ ఫలితం రాకపోగా విష ప్రచారం చేయడం మొదలుపెడతారు.
- వికసిత ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం కావాలి.
- అక్టోబర్ 2న మన విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేస్తాం
- కలెక్టర్లు డిస్ట్రిక్ విజన్ డాక్యుమెంట్ తయారుచేయాలి. సెప్టెంబర్ 20కి 100 రోజులు అవుతుంది.
- ఇప్పటికే 5 సంతకాలు పెట్టాం. 7 శ్వేత పత్రాలు విడుదలచేశాం.
- విజన్ 2020ని అప్పట్లో ఎగతాళి చేశారు. చేసి చూపించాం. అలాగే కొత్త విజన్ ను ఆలోచించాలి.
- సూపర్ సిక్స్ హామీలకు కట్టుబడి ఉన్నాం.
- ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లను పెట్టబోతున్నాం
- ఎన్నికల మేనిఫెస్టో అందరి దగ్గరా ఉంటుంది.
- నాన్ ఫైనాన్షియల్ ఇష్యూస్ ను ముందుగా పరిష్కరించాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలి. తద్వారా మంచి మార్పు వస్తుంది
- త్వరలోనే మళ్లీ 1995 చంద్రబాబు నాయుడును చూస్తారు.
- హైదరాబాద్, ఐటీ అభివృద్ధిని అధికారులే చేశారు.
- ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు. మీ ద్వారా పనులు చేయించాలి.
- అంగన్ వాడీకి వెళ్తా, డ్రైయిన్ కు వెళ్తా.. అధికారులు ప్రజల కనీస అవసరాలను గుర్తించాలి. గ్యాస్, స్ట్రీట్ లైట్లు, రోడ్లు, సిమెంట్ రోడ్లు, వేస్ట్ మేనేజ్ మెంట్ తదితర సమస్యలు గుర్తించి పరిష్కరించాలి.
- టూరిజానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
- ఎంత పెట్టుబడులు పెట్టారన్నది కాదు ఎంత మందికి ఉపాధి కల్పించామన్నది ముఖ్యం.
- మంచిగా ఆలోచిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది.
- రాష్ట్రంలో నదుల అనుసంధానం జరగాలి. ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలి. తద్వారా ఆర్థిక పరిపుష్టి జరుగుతుంది
- ఇన్నోవేటివ్ గా పనిచేయగలగాలి. వర్క్ హార్డ్, వర్క్ స్మార్ట్, థింక్ గ్లోబల్లీ ఇది మన నినాదం కావాలి.

# గత ప్రభుత్వం వ్యవస్థలను ఆటబొమ్మలుగా మార్చింది

- **వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా కూటమి పాలన**
- **ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, బాధలు తట్టుకొని ప్రభుత్వాన్ని స్థాపించాం**
- **ప్రజల నమ్మకానికి న్యాయం చేస్తాం**
- **రాష్ట్ర ప్రగతి కోసం సమష్టిగా పని చేద్దాం**
- **ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు అనుభవం, పాలన దక్షతతో రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకొద్దాము**
- **సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**రాజధాని వార్తలు, అమరావతి:** 164 శాసనసభ స్థానాలు... 21 లోక్ సభ స్థానాలు... 93 శాతం స్ట్రయికింగ్ రేట్ తో ఎన్డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. వారు మనపై పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేయాల'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, వ్యవస్థలను బతికించాలనే ఉద్దేశంతోనే అన్నీ తట్టుకొని నిలబడ్డామన్నారు. బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలుగా మార్చిందని చెప్పారు. అత్యుత్తమ పాలనలో ఒకప్పుడు మోడల్ గా ఉన్న రాష్ట్రం... గత ఐదేళ్ల పాలనలో ఎంత దారుణంగా దిగజారిపోయిందో చూశామనీ, గత పాలకుల విధానాల వల్ల పాలన ఎలా ఉండకూడదు అనే విషయానికి రాష్ట్రం మోడల్ గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మన రాష్ట్రంలో పనిచేయడానికి పోటీ పడేవారని, మళ్లీ అలాంటి పరిస్థితి తీసుకొద్దామని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుభవం, పాలన దక్షతతో రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "వ్యవస్థలను బలోపేతం చేయాలని రాజకీయాల్లోకి వచ్చాం. మేము ఈసారి అధికారంలోకి రాకపోయినా ప్రజాస్వామ్యంలో నిలబడి వ్యవస్థను బలోపేతం అయ్యేలా చేసేవాళ్లం. దేవుడి దయవల్ల అధికారంలోకి వచ్చాం. మాది మంచి ప్రభుత్వం.. జవాబుదారీతనం ఉన్న ప్రభుత్వం.

- **పంచాయతీల బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నాం**

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, రక్షిత మంచినీటి సరఫరా, అటవీశాఖ, శాస్త్రసాంకేతిక శాఖలను తీసుకున్నాను. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి రిజల్యూషన్ చేస్తున్నాం. తద్వారా పంచాయతీలను బలోపేతం చేస్తాం. గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలు చేస్తున్నాం. పిఠాపురం నియోజకవర్గంలో లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ను పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. జలజీవన్ మిషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 5.4 కోట్ల గృహాలకు తాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కొత్త రోడ్లు, ఉన్న రోడ్లు బాగు చేయడం మా ప్రభుత్వ లక్ష్యం. ఈ ఆర్థిక సంవత్సరంలో 4721 కిలోమీటర్ల రోడ్లను మరమ్మత్తు చేయాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 29.23 శాతం 37,400 చదరపు కిలోమీటర్ల నోటీఫై చేసిన అడవులు ఉన్నాయి. నోటిఫై చేసిన అటవీ పరిధికి అదనంగా 10,221 చదరపు కిలోమీటర్ల గ్రీన్ కారిడార్ ఉంది. చెరువు తీరాలు, ఇనిస్టిట్యూషన్ ల్యాండ్స్, పంచాయతీ ల్యాండ్స్ లో కూడా అటవీకరణను ప్రోత్సహించాల్సి ఉంది. గుంటూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటవీ పరిధి తక్కువగా ఉంది. ఇక్కడ అడవులు పెంచేందుకు కృషి చేయాల్సి ఉంది.

- **వికసిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందరి సహకారం అవసరం**

'రాజ్యాంగం ఎంత గొప్పగా ఉన్నా.. దాన్ని అమలు పరిచేవారు సరిగా లేకపోతే ఆ వ్యవస్థ పని చేయదు. బలహీనమైన రాజ్యాంగం ఉన్నా ప్రజల కోసం పని చేసేవారు ఉంటే ఆ వ్యవస్థ కచ్చితంగా పనిచేస్తుందని డాక్టర్ అంబేద్కర్ గారు చెప్పారు. గత ప్రభుత్వంలో వ్యవస్థలను ఎలా ఛిద్రం చేశారో మనం చూశాం. పాలన అనుభవం ఉన్న వ్యక్తి శ్రీ చంద్రబాబు నాయుడు నేర్చుకోవాలనుకునే తపన ఉన్న నాలాంటి వ్యక్తి, పాలన అనుభవం ఉన్న మంత్రి వర్గ సహచరులు కలిసి వ్యవస్థలను ముందుకు తీసుకువెళతాం. శ్రీ చంద్రబాబు నాయుడు గారి విజన్‌ను తాము ముందుకు తీసుకువెళతాం. విభజన ముందు 20 ఏళ్ల పాటు అవమానాలు.. ఇబ్బందులుపడ్డాం.

- **రాష్ట్రంలోకి అనుమతించని పరిస్థితి**

రాష్ట్ర విభజన నాటి నుంచి ఇప్పటి వరకు మనం నలుగుతూనే ఉన్నాం. గత ప్రభుత్వంలో బోర్డర్ దాటి రాష్ట్రంలోకి రావడానికి కూడా అనుమతించని పరిస్థితి. అన్నింటినీ దాటుకుని ముందుకు వచ్చాం. పరిపాలనలో ఒక అడుగు ముందుకు పడాలి తప్ప వెనక్కి వెళ్ల కూడదు. రాష్ట్ర అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం. 2047లో భారత్ సూపర్ పవర్ కావాలన్నా, వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం పూర్తి కావాలన్నా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సహకారం అవసరం" అన్నారు.

# ఈ-పంటలో పంట డిజిటల్ రికార్డింగ్

- **10 లక్షల మందికి కౌలు రైతు గుర్తింపు కార్డులిస్తున్నాం**
- **రాబోయే 5 ఏళ్లలో 20లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం**
- **కలెక్టర్ల సదస్సులో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఈ-పంట నమోదు కార్యక్రమంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ల సదస్సులో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ సూచించారు. ఈ-పంట నమోదులో ఈ సారి నేరుగా రైతులు సాగు చేస్తున్న పొలం వద్దకే వచ్చి వారు సాగు చేస్తున్న పంటను డిజిటల్ రికార్డింగు చేస్తున్నామని తెలిపారు. దీనివల్ల నిజంగా పొలంపైన సాగు చేస్తున్న రైతుకు లబ్ధి చేకూరుతుందన్నారు. కౌలు రైతులకు లబ్ధి చేకూరేలా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించే బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని చెప్పారు. ఈ-పంట డిజిటల్ రికార్డింగు వల్ల 90 శాతం కౌలు రైతులకు లబ్ధి చేకూరే అవకాశముందన్నారు. 10లక్షల మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులు వ్యవసాయరంగానికి ప్రతికూలంగా మారతున్నాయని చెప్పారు. కొన్ని చోట్ల రైతులు కేవలం ఒకే పంటకు పరిమితమవుతున్నారని అలాంటి రైతులను గుర్తించి వారిని రెండు, మూడు పంటలు వేసే దిశగా ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయంపైన ఆధారపడుతున్నారని వివరించారు. గత ఐదు సంవత్సరాల్లో వ్యవసాయరంగం ఆశాజనకంగా లేదని, వ్యవసాయ ఉత్పత్తి పడిపోయిందని, వ్యవసాయ ఉత్పత్తి శాతం పెరిగేలా చేయడంలో జిల్లాలో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని సూచంచారు. ఆయా జిల్లాల్లో పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి ఏం చేయాలి, ఉత్పత్తులు ఎలా పెంచాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ఆ జిల్లాలో లేదా ఇతర ప్రాంతాల్లో కొంతమంది రైతులు ఆచరిస్తున్న మంచి వ్యవసాయ పద్ధతులను గుర్తించి వాటిని మిగిలిన రైతులూ పాటించేలా చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రకృతి సేద్యాన్ని బాగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, ప్రకృతి సాగును ప్రోత్సహించే చర్యలపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో 20 లక్షల హెక్టార్లను ప్రకృతి సేద్యంలోకి తీసుకురావాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో సహకారబ్యాంకుల్లో పూర్తి స్థాయి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు.

BUY / SELL CAPITAL AMARAVATI CRDA PLOTS 9440662699

### మత్స్యకారుల పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్

- **రాబోయే 3 నెలల్లో 4,500 పడవలకు ఏర్పాటు**
- **కలెక్టర్ల సదస్సులో మత్స్యశాఖకార్యదర్శి బాబు ఏ.**

**రాజధాని వార్తలు, అమరావతి:** మత్స్యకారులకు ఉపయోగపడేలా చేపలవేటకు ఉపయోగించే పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్, ట్రాకింగ్ డివైజ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మత్స్యశాఖ కార్యదర్శి బాబు, ఏ తెలిపారు. మత్స్యశాఖ నిర్దేశించుకున్న లక్ష్యాల గురించి ఆయన సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వివరించారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు ఉపయోగపడేలా ఇస్రో సహకారంతో వారి పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీనివల్ల మత్స్యకారులకు చేపలు ఏ ప్రాంతంలో ఉన్నాయి అనే సమాచారం ముందుగానే తెలిసే వీలు కలిగి చేపల వేట మరింత సులభతరమవుతుందన్నారు. చేపల వేటకు వెళ్లిన పడవ ఎక్కడ ఉంది, ఏ మార్గంలో వెళ్లింది కూడా తెలుస్తుందని, విపత్తుల సమయంలో ఇది వారికి మరింత ఉపయోగపడుతుందన్నారు.

రాబోయే 3 నెలల్లో 4,500 పడవలకు ఈ డివైజ్‌ను ఏర్పాటు చేసి, మిగిలిన వాటికి దశలవారీగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. చేపల ఎగుమతుల్లో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ రంగంలో 15 శాతం వృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మించబోతున్నామని వాటి నిర్మాణ పనులపైనా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. బాపట్లలో ఆక్వా పార్కు, పులికాట్ సరస్సులో రాయదరువు వద్ద సీ మౌత్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు

BUY / SELL AP CAPITAL AMARAVATI LAND POOLING PLOTS - 9440662699

## సోషల్ సెక్టార్ - వెల్ఫేర్ - చర్చ

1. సోషల్ / ట్రైబల్ వెల్ఫేర్
2. బీసీ వెల్ఫేర్ / ఈడబ్ల్యూఎస్
3. మైనారిటీ వెల్ఫేర్
4. విమెన్ , చైల్డ్ వెల్ఫేర్
5. సివిల్ సప్లైస్.. అంశాలపై ప్రధానంగా చర్చించారు.

కె. కన్నబాబు, ఐఏఎస్, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రి మెట్రిక్ హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, రెసిడెంట్ స్కూల్స్ సంఖ్యా వివరాలు వెల్లడించారు. అలాగే 2023 -24 ఏడాదికి సంబంధించి అకడమిక్ పెర్ఫార్మెన్స్, 2023 - 24 ఏడాది అడ్మిషన్లను వివరించారు. ప్రభుత్వ స్కూల్స్, హాస్టల్స్ లో చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలను వెల్లడించారు.

ఈ ఏడాది కాలంలో సోషల్ సెక్టార్ లో సాధించిన విజయాలను తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎం - ఏజేఏవై, పీఎం - ఏజీవై స్కీమ్స్ విశేషాలను పేర్కొన్నారు. ట్రైబల్ ఏరియా - సోషియో ఎకనామిక్ ఇండికేటర్స్, హెల్త్ ఇండికేటర్స్, ఎడ్యుకేషనల్ ఇండికేటర్స్, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ -2006, సికిల్ సెల్ అనీమియా మిషన్ గురించి వివరించారు. అలాగే, వచ్చే ఏడాదికి సోషల్ సెక్టార్‌లో సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న అంశాలను విశదీకరించారు.

పి. భాస్కర్, ఐఏఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు, ఈడబ్ల్యూఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీసీ వెల్ఫేర్ స్థితిగతుల గురించి వివరించారు. ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల వివరాలను తెలిపారు. డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శ్రీ హిమాన్షు శుక్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు అక్కడి వెల్ఫేర్ హాస్టళ్లలో మెరుగైన ఫలితాలు సాధించడం, ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏపీ బాక్వార్డ్ క్లాసెస్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రాధాన్యత, కార్యక్రమాలను వెల్లడించారు. రాష్ట్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సంఖ్యా వివరాలు, విద్యార్థినీ విద్యార్థుల చేరికల శాతాలను తెలిపారు.

కె. హర్షవర్ధన్, ఐఏఎస్, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా 493.87 లక్షలు కాగా వీరిలో 43.46 లక్షలు మైనార్టీలు ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ భూములు, వాటి సర్వే వివరాలను తెలిపారు. 2025, 2026, 2027 సంవత్సరాలలో లక్ష్యంగా పెట్టుకున్న భూముల సర్వే వివరాలను, యాక్షన్ ప్లాన్ ను వెల్లడించారు.

ఎ. సూర్యకుమారి, ఐఏఎస్, మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వాస్తవ పరిస్థితుల గురించి వెల్లడించారు. 18 ఏళ్లు నిండక ముందే జరుగుతున్న బాల్య వివాహాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పోషకాహారాల లెక్కలను తెలిపారు. పలు జిల్లాల్లో అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పోషకాహారాల విషయంలో మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జన రద్దీ ఉండే బస్టాండులు వంటి ప్రాంతాల్లో తల్లులు పిల్లలకు పాలిచ్చే కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు.

సిద్ధార్థ్ జైన్, ఐఏఎస్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పౌర సరఫరాల శాఖ విధి విధానాలను వెల్లడించారు. ఇన్ఫార్మ్, రిఫార్మ్, పెర్ఫార్మ్ విధానంలో టైమ్, క్వాలిటీ, క్వాంటిటీ లక్ష్యాలను పెట్టుకుని ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సరసమైన ధరలకే రైతు బజార్‌లలో బియ్యం, కందిపప్పు విక్రయాలు ప్రారంభించామన్నారు. పేదవారికి అందించే నిత్యావసరాల కోసం నెలకు రూ. వెయ్యి కోట్ల వరకు ఖర్చు చేస్తోందని, దీనిలో ఎలాంటి అక్రమాలు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. కాకినాడలో 26 వేల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నామన్నారు. పంటల ఉత్పత్తి పెరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## అక్టోబర్ 2న విజన్ 2047 పత్రం విడుదల

ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యం

కలెక్టర్ల సదస్సులో కార్యాచరణ ప్రణాళిక వివరించిన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్

అమరావతి: అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటును విడుదల చేస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన కార్యాచరణ గురించి కలెక్టర్ల సదస్సులో ఆయన వివరించారు. ప్రస్తుతానికి ఈ విజన్ డాక్యుమెంటుకు వికసిత్ ఆంధ్రప్రదేశ్ అనుకుంటున్నామని దీనికి ఇంకా మంచి పేరు ఎవరైనా సూచించవచ్చన్నారు. జీరో పావర్టీ, సోషియల్ అండ్ ఫిజికల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్, డెమోగ్రఫిక్ మేనేజ్‌మెంట్, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు అంశాలు ప్రధాన లక్ష్యంగా ఈ డాక్యుమెంటు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధి సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ నెల 6 నుంచి 8 వతేదీ వరకు ప్రభుత్వ కార్యదర్శులతో నీతి ఆయోగ్ అధికారులు భేటీ అవుతారని, ఈ నెల 15వ తేదీలోపు ఈ విజన్ డాక్యుమెంటుకు సంబంధించి ఆయా శాఖల అధికారుల నుంచి సూచనలు సలహాలు తీసుకుంటామన్నారు. సెప్టెంబరు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రజల నుంచి సలహాలు సూచనలు తీసుకోవడానికి ఈ డాక్యుమెంటును పబ్లిక్ డొమైన్లో పెడతామని చెప్పారు. మొత్తం 12 రకాలు ప్రాధాన్యతా అంశాలతో ఈ డాక్యుమెంటును రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబరు 2వ తేదీ ఈ విజన్ 2047 డాక్యుమెంటును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేస్తారని వెల్లడించారు.

## విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.
- డ్రాప్ అవుట్ సంఖ్య జీరోకు చేరాలి. జీఈఆర్ పెరగాలన్నది లక్ష్యం.
- బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి.
- కిట్ల పంపిణీలో 2, 3 నెలల ఆలస్యం అయింది. సకాలంలో పంపిణీ చేయడంలో విఫలమైన సంబంధిత ఏజెన్సీని పక్కనబెట్టాలి.
- ఉన్నత విద్యాశాఖలో ఏపీఏఏఆర్(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) చేస్తే మన రెగ్యులర్ అకాడమిక్ స్కిల్స్ పై ఒక ఐడియా వస్తుంది
- స్థానిక, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాలి.
- రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్, టెక్నికల్, యూనివర్సిటీలు, హయ్యర్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, ఎలిమెంటరీ తదితర విద్యా సంస్థలు ఉన్నాయి. వీటిని భావితరాల భవిష్యత్ కేంద్రాలుగా (ఫ్యూచరిస్టిక్ ఎడ్యుకేషన్ సెంటర్స్ గా) తయారుచేయాలి.
- కాలానికనుగుణంగా కరికులమ్ మార్పు చెందాలి
- ఏపీ విద్యా వ్యవస్థ బెస్ట్ అనేలా విధానాలు ఉండాలి
- అధికారులు ఎప్పటికప్పుడు లక్ష్యాలు నిర్దేశించుకొని సాధనకు కృషి చేయాలి.
- 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు పాఠశాలల్లో ఉండాలి. అంతకన్నా తక్కువ వయస్సు ఉన్న వాళ్లు అంగన్ వాడీల్లో ఉండాలి.
- ప్రస్తుతం పాఠశాలల్లో విజ్ఞాన విహార యాత్రలు లేవు. క్రీడలు లేవు.
- విద్యావ్యవస్థ ధ్వంసం అయ్యింది
- మళ్లీ విజ్ఞాన విహార యాత్రలు, క్రీడలు పాఠశాలల్లో ప్రవేశపెట్టాలి. ఒత్తిడిలేని విద్యను అభ్యసించాలి. ఆనందంగా పిల్లలు చదువుకోగలగాలి.
- గతంలో మా హయాంలో ఆన్ లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టాం. ఇంటరాక్టివ్ విద్యా విధానం తీసుకొచ్చాం. అయినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఉత్తమ విద్యా విధానాలు అవలంభించాలి.
- ఆడియో, వీడియో, ఫీల్డ్ ఎడ్యుకేషన్ విధానం ఎలా ప్రవేశపెట్టాలి అన్న అంశం ఆలోచించాలి.
- విద్యార్థుల్లో స్కిల్స్ మరింత మెరుగుపరచాలి.
- 20 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పాం.
- వర్క్ స్టేషన్ లు క్రియేట్ చేయాలి. ఈ తరహా ఇన్నోవేటివ్ స్కీమ్ లు తీసుకురావాలి. తద్వారా 5-10 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. స్కిల్స్ మెరుగుపరుచుకుంటే అదనపు ఇన్సెంటివ్ లు ఇస్తాం. దేశంలో ఈ తరహా ఎవరూ స్ట్రక్చర్ చేయలేదు.
- వర్చువల్ వర్కింగ్ కి పాలసీ తయారుచేయాలి. 100 మందిని పిలిచి ముందు వర్క్ షాప్ పెడదాం. అందరూ యాక్సెప్ట్ చేసిన తర్వాత పాలసీ తయారుచేద్దాం. ఆంధ్రప్రదేశ్ ను వర్చువల్ వర్కింగ్ హబ్ గా మారుద్దాం. తద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుదాం.
- ఒకప్పుడు మన వాళ్లు అమెరికాకు వెళ్లి పని చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అమెరికా వాళ్లు వచ్చి మన దగ్గర కంపెనీ పెట్టే పరిస్థితి రావాలి.
- విద్యార్థుల మెరుగైన భవిష్యత్ కు బాటలు వేద్దాం.
- గ్రామ సచివాలయం ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల వివరాలు వెలికితీయాలి. ఎంత మంది వర్క్ చేస్తున్నారన్న వివరాలు సేకరించాలి.
- ఎంప్లాయిమెంట్ అనేది అన్ని ప్రాంతాలకు విస్తరించాలి.
- డిజిటల్ కరెన్సీ వచ్చిన సమయంలో యూపీఐ, క్యూఆర్ కోడ్ తెచ్చాం.
- ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ) ప్లాట్ ఫామ్ అనేది యూపీఐ మాదిరి ప్లాట్ ఫామ్ వస్తే ఒకే వేదిక పైకి ఉత్పత్తిదారులు, వినియోగదారులు తీసుకొస్తాం. మిగిలిన వారిని కూడా ఒకే వేదిక పైకి తీసుకురాగలిగితే ఏం కావాలన్నా ఆన్ లైన్ లో కొనగలుగుతాం. అదే విధంగా ఉత్పత్తి చేసిన వస్తువును అమ్ముకునే వీలు కలుగుతుంది. ఉదాహరణకు అగ్రి కల్చర్ ప్రొడక్ట్స్, హ్యాండీక్రాఫ్ట్ తదితర వస్తువులను అంతర్జాతీయ స్థాయిలో అమ్ముకునే అవకాశం ఉంది. ఇదే భవిష్యత్తు కాబోతుంది. దీనిపై కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది.

## అడవుల విస్తీర్ణం పెంచండి

- రూ.13.5 కోట్లతో జిల్లాలో సీడింగ్ కార్యక్రమం
- అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరామ్

అమరావతి: అడవుల విస్తీర్ణం పెంపు దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరామ్ కోరారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం పెంచాల్సిన ఆవశ్యతకత గురించి వివరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగేదని, గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇది జరగలేదని తెలిపారు. ఇప్పుడు మళ్లీ మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. అలాగే వనం-మనం, నీరు చెట్టు, వనం పిలుస్తోంది లాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేట్టాలన్నారు. రాష్ట్రంలో హరిత ఛత్రం (గ్రీన్ కవర్) విస్తరించడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అడవులు పెంచే చర్యల్లో భాగంగా రూ.13.5 కోట్లతో విత్తనాలు వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి జిల్లాలో 50 లక్షల విత్తనాల సీడింగ్ పనులు చేపట్టే కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు.

BUY / SELL CAPITAL
AMARAVATI CRDA
LPS PLOTS
9440662699

## అమ్మా సీతమ్మ తల్లి... ఆకలేస్తుందమ్మా" అని పిలవగానే ఎంతో...

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి " డొక్కా సీతమ్మ" గారి పేరు పెట్టిన సందర్భంగా.. ఆవిడ గురించి నేటి తరానికి తెలియని చాలా విషయాలు మీ ముందుకి.

అర్ధరాత్రి రెండుగంటల సమయంలో వర్షంలో తడిసిన వ్యక్తి "అమ్మా సీతమ్మ తల్లి... ఆకలేస్తుందమ్మా" అని పిలవగానే ఎంతో ఆప్యాయంగా ఆ టైంలో వంటచేసి అన్నం పెట్టి, దుప్పటి, వస్త్రాలు ఇవ్వగలిగిన ఔదార్యవతి. డొక్కాసీతమ్మ తల్లి వర్ధంతి ఏప్రియల్ 28.

శ్రీ మతి డొక్కా సీతమ్మ గారు తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రాపురం తాలుకా, మండపేట గ్రామంలో 1841, అక్టోబరు రెండోవారంలో జన్మించారు. ఈమె తండ్రి అనుపిండి భవానీశంకరం, తల్లి నరసమ్మ గార్లు. సీతమ్మ గారి తండ్రి శంకరం గారిని గ్రామస్తులు 'బువ్వన్న' గారనే పేరుతో పిలుస్తుండేవారు. దానికి కారణం ఆయన అడిగిన వారందరికీ 'బువ్వ' (అన్నం) పెట్టటమే!

అటువంటి తండ్రికి కూతురిగా జన్మించిన సీతమ్మ గారు అన్నార్తుల ఆకలిని తీర్చిన మహా ఇల్లాలు. విద్యా అభ్యసనలు లేని సాధారణ గృహిణి ఆమె. బాల్యంలో సీతమ్మ గారికి తల్లితండ్రులు కథలు, పాటలు, పద్యాలు అన్నింటినీ నేర్పారు. ఆ రోజుల్లో స్త్రీలు విద్య నేర్చుకునే అవకాశాలు సరిగా లేకపోవడంతో ప్రాచీన సంప్రదాయాలకు తలవంచి. పెద్దబాలశిక్ష వంటి గ్రంధాన్ని కూడా పూర్తిగా అధ్యయనం చెయ్యకుండా నే పెళ్ళికి సిద్ధపడాల్సి వచ్చింది. సీతమ్మ గారి బాల్యంలోనే ఆమె తల్లి నరసమ్మ గారు మరణిస్తే, ఇంటిని చక్కదిద్దే భారం సీతమ్మ గారి మీద పడింది. దానిని ఒక పవిత్రమైన బాధ్యతగా ఆమె స్వీకరించింది.

గోదావరినదీ పరీవాహక ప్రాంతంలోని కొన్ని గ్రామాలను లంక గ్రామాలని అంటారు. అటువంటి ఒక లంక గ్రామం లంకగన్నవరం. ఆ గ్రామంలో డొక్కాజోగన్న పంతులు గారనే పెద్ద ధనవంతుడు ఉండేవాడు. ఆయన ధనవంతుడే కాకుండా పెద్ద రైతు కూడా. వీటన్నిటినీ మించి మంచి వేదపండితుడు. బువ్వన్నగారు సీతమ్మను డొక్కా జోగన్న గారికిచ్చి. అతి వైభవంగా వివాహాన్ని జరిపించారు. సీతమ్మగారు అత్తవారింట్లో అడుగు పెట్టగానే ఆమె ఇంటి పేరు 'డొక్కా' గా మారింది. ఆమెలో సహజంగా ఉన్న ఉదారగుణం, దాతృత్వం రోజు రోజుకూ పెరగసాగాయి. జోగన్న, సీతమ్మ గార్ల దాంపత్యం అన్యోన్యమైనది. ఆ పుణ్య దంపతులను చూసి చుట్టుపక్కల గ్రామాల వారందరూ గొప్పగా చెప్పుకునే వారు. ఆప్యాయతా, ఆదరణలకు నిలయంగా వారి ఇంటిని గురించి ఆచుట్టుపక్కల గ్రామస్తులందరూ ఆ రోజుల్లో గొప్పగా చెప్పుకునేవారు.

లంక గ్రామాలకు చేరుకోవాలంటే, నేటికీ కూడా పడవే ముఖ్యమైన ప్రయాణ సాధనం. జోగన్నగారి గ్రామమైన లంకగన్నవరం త్రోవలో ఉండటంచేత, చాలామంది ప్రయాణీకులు వారి ఇంటలోనే భోజనాలు చేసేవారు. ఏ వేళ అతిధులు వచ్చినా వారికి అన్నపానాదులు లేవని చెప్పకుండా వారికి సకల మర్యాదాలు చెయ్యటం. ఒక పవిత్రకార్యంగా ఆ దంపతులు స్వీకరించారు.
అచిరకాలంలోనే ఉభయ గోదావరి జిల్లాలలో 'అపర అన్నపూర్ణ' గా శ్రీమతి సీతమ్మ గారు పేరుపొందారు. లంక గ్రామాలకు తరచుగా వరదల వల్ల ప్రమాదాలు ఏర్పడేవి. నిలువ నీడలేని బాధితులను ఆదుకొని వారికి వసతి, భోజన సదుపాయాలను నిరాటంకంగా ఏర్పాటు చేసే ఉదాత్త గుణశీల సీతమ్మగారు. మగవాడు సంపాదించి ఎంత తెచ్చినా, ఔదార్యం లేని స్త్రీ ఉంటే ఆ సంపాదనకు అర్ధం, పరమార్ధం ఉండవు. అన్నదానం చేసి మానవతకు అర్థం చెప్పిన మహిళాశిరోమణి సీతమ్మగారు. అలా అచిరకాలంలోనే ఆమె ఖ్యాతి భారతదేశమంతా వ్యాపించటమే కాకుండా, ఆంధ్ర దేశపు కీర్తిని ఇంగ్లండు వరకు వ్యాపింపజేసిన మహా ఇల్లాలు సీతమ్మ గారు. అన్నం పెట్టేటప్పుడు ఆమె చూపే మాతృప్రేమ మరువరానిది.
ఆవిడ జీవితమంతా మాతృప్రేమను పంచిన మహనీయురాలు గొప్ప నిరతాన్నదాత. వచ్చిన వాళ్లకి లేదనకుండా అన్నం పెట్టేవారు. ఆవిడ ధృతి, దీక్ష ఎంత గొప్పవంటే - ఆవిడ జీవితములో ఒకే ఒక్కసారి అంతర్వేది లక్ష్మి నరసింహా స్వామి దర్శనానికని బయలుదేరారు. బయలుదేరి, గోదావరి వంతెన వద్ద పల్లకి ఆపారు. ఆవిడ పల్లకిలో కూర్చున్నారు, బోయీలు అలసిపోయి గట్టు మీద కూర్చున్నారు. అటుగా పి.గన్నవరం వైపు వెళ్ళిపోతున్న ఒక బృందంలో పిల్లలు ఆకలి అని ఏడుస్తుంటే, పెద్దవాళ్ళు "ఒక్క అరగంట లో గన్నవరం వెళ్లిపోతాం... అక్కడ సీతమ్మ గారు మనకు అన్నం పెడతారు" అని మాట్లాడుకోవటం విన్నారు సీతమ్మగారు. వెంటనే ఆవిడ అంతర్వేది వెళ్ళటం మానేసి, పల్లకి వెనక్కి తిప్పెయ్యండి... వీళ్ళకి అన్నం పెట్టాలి అని వెనుకకు వెళ్ళిపోయారు. ఇది ఆమె ఔదార్యానికి ఓ మచ్చుతునక.

నిరంతర అన్నదానంతో ఆఖరికి ఆవిడ పరిస్థితి ఎక్కడికి వెళ్లిపోయిందంటే, అందరికీ పెట్టి పెట్టి, ఆ దంపతులకి తినటానికి ఏమీ లేకుండా పోయింది.
ఒకానొకప్పుడు ఆవిడ భార్తగారు "ఎందుకు ఇంకా ఈ అన్నదానం? మనకి కూడా తినటానికి ఏమీ లేదు. వచ్చి ఎవరైనా




తలుపుకొడితే సిగ్గేస్తోంది! పెట్టడమా మానవు! ఇంత అన్నం పప్పైనా పెడతావు..." అన్నారు. దానికి ఆవిడ "నేను నిస్వార్థముగా పెట్టేటప్పుడు, వచ్చిన వారు తింటున్నప్పుడూ వచ్చినదీ, తింటున్నదీ శ్రీ మహా విష్ణువని నమ్మి పెట్టాను. ఎవరిని నమ్మి నేను పెట్టానో వాడు పెట్టే చేతిని ఎందుకు నరికేస్తాడు? మనకీ వాడే పెడతాడు" అని చెప్పింది. తరువాత ఒక రోజు సాయంకాలం ఇన్నాళ్ళ నుంచీ దున్నుతున్న అదే పొలానికి వెళ్లి సీతమ్మ గారి భర్త గునపంతో తవ్వుతున్నారు. గునపానికి ఏదో తగిలి ఖంగుమంది. ఆయన మట్టి తీసి చూస్తే ఒక బిందె కనపడింది. బిందె మూత తీస్తే, దాని నిండా బంగారు నాణాలే. ఆ బంగారు కాసుల రాశులతో మళ్లీ రోజూ కొన్ని వందల మందికి అన్నదానం చేసారు.

ఆశ్చర్యం ఏమిటంటే బ్రిటిష్ చక్రవర్తి తూర్పు గోదావరి జిల్లా కలక్టరుకి డొక్కా సీతమ్మ గారి ఫోటో తీసి పంపించమని ఉత్తరం వ్రాసాడు. దేనికి అంటే "నాకు పట్టాభిషేకము జరిగేటప్పుడు ఆవిడకు నమస్కారం పెట్టాలి. కానీ ఆవిడ సముద్రము దాటి రారు కాబట్టి, ఆ సమయములో ఒక సోఫా వేసి, ఆవిడ ఫోటో అందులో పెట్టి, ఆవిడకు నమస్కారము పెట్టి అప్పుడు పట్టాభిషేకము చేసుకుంటా" అని వ్రాసాడు. తూర్పు గోదావరి జిల్లా కలక్టరు గారు ఫోటోగ్రాఫర్ ని తీసుకుని ఆవిడ దగ్గరకు వెళ్తే, "నేను ఈ సన్మానాల కోసం, ఫోటోల కోసం, నమస్కారాల కోసం అన్నదానం చెయ్యలేదు. విష్ణు మూర్తికి అన్నం పెడుతున్నాని పెట్టాను. దీనికి ఫోటోలు పట్టభిషేకలు ఎందుకు, వద్దు" అన్నారు ఆవిడ. "అమ్మ ఇది బ్రిటిష్ ప్రభువుల ఉత్తరం. మీరు తీయించుకోకపోతే నా ఉద్యోగం తీసేస్తారు" అని ఆ కలక్టరు గారు చెబితే, "నీ ఉద్యోగం పోతుంది అంటే, తీయించుకుంటా, నువ్వు అన్నం తినాలి" అని ఆమె ఫోటో తీయించుకున్నారు .

బ్రిటిష్ చక్రవర్తి నిజంగానే ఒక సోఫాలో ఆవిడ ఫోటో పెట్టి, నమస్కరించి, పట్టాభిషేకం చేసుకున్నాడు. ఆవిడకి పంపించిన పత్రం కూడా ఇప్పటికీ ఉంది.

ఒక మనిషి నిస్వార్థముగా, ధృతితో, పట్టుదలతో లక్ష్య సిద్ది కోసం పాటుపడితే, వారు ఎంత ఎత్తుకైనా ఎదుగుతారు, వారిని దైవం కూడా నిరంతరం కాపాడుతారు. దీనికి డొక్కా సీతమ్మ గారి జీవితమే నిదర్శనం.

అన్నదానాన్ని మించిన దానంలేదని చెప్పటమే కాకుండా నిస్వార్ధంగా జాతి, కుల, మత విచక్షణ చూపించకుండా అన్నార్తులందరికీ మాతృప్రేమను పంచి జీవితాన్ని చరితార్ధం చేసుకున్న 'అపర అన్నపూర్ణమ్మ' మన డొక్కా సీతమ్మ గారు! ఈ జాతిరత్నం 1909 ఏప్రియల్ 28న శివైక్యం చెందారు.
ఈమె జీవిత చరిత్రను గురించి నేటి తరానికి తెలియచేయటం, ఆమె చేసిన నిస్వార్ధ సేవలను గుర్తుచేసి ఆమె చరిత్ర నుండి స్ఫూర్తివంతుల ను చేయటమే ఆమహానీయురాలికి మనం ఇవ్వగలిగే ఘనమైన నివాళి!

## మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే నడిరోడ్డుపై...

- **నడి రోడ్డుపై చంపేస్తామంటూ నాడు బెదిరింపులు**
- **మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఫిర్యాదు**
- **వినతులతో తరలివచ్చిన అర్జీదారులు స్వీకరించి పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారులు, నాయకులకు ఫోన్లు చేసిన నేతలు**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే నడిరోడ్డుపై చంపి కాలువలో పడివేస్తామని తనను బెదిరించారని.. తమ భూమి లాక్కుని ఇబ్బంది పెడుతున్నారని... నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భయం వీడి బయటకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నానని.. ఆచంట నియోజకవర్గం పెనుమంట్ర మండలం వేలగలేరు గ్రామానికి చెందిన కొవ్వూరి భాస్కరరెడ్డి మంగళగిరి టీడీజీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీతారామాలక్ష్మిల ముందు అర్జీని అందిస్తూ వాపోయాడు.. తనకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

చిత్తూరు జిల్లా వేనుగోపాలపురం మండలం పెనమలూరు గ్రామం వడ్డెర కమ్యూనిటీకి చెందిన ఇంటర్ చదివే అమ్మాయిని మాజీ ఉపముఖ్యమంత్రి అయిన నారాయణ స్వామి బంధువులు బందించి అత్యాచారం చేసి అతి దారుణంగా 29/09/2.23న చంపారని... దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించి కేసును తప్పుదారి పట్టించారని...వడ్డెర సమాజిక వర్గముకు చెందిన భవ్యశ్రీకి జరిగిన అన్యాయంపై నేరస్తులను శిక్షించాలని... టీడీపీ రాష్ట్ర బీజీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపు మునుస్వామి వినతి పత్రం అందించారు.

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి గ్రామానికి చెందిన పోతల రాజప్పన్న విజ్ఞప్తి చేస్తూ... రణస్థం నుండి రామ తీర్థం వరకు ఉన్న కేఆర్ రోడ్డు ఎప్పుడో 14 సంవత్సరాల క్రీతం నిర్మించారని... నేడు ఆరోడ్డు గుంతలతో అధ్వానంగా ఉందని... ఆరోడ్డులో వెళ్లాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని. దయ ఉంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రీవెన్స్ వినతిపత్రం అందించారు.

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలానికి చెందిన మహిళ పార్వతి పొట్టకూటికోసం 2013 లో దుబాయి వెళ్లిందని.. ఆమె ఏమైందో ఆమె జాడ తెలియలేదని.. దయ ఉంచి ఆమెను ఇండియాకు తిరిగి రప్పించగలరని ఆమె బందువు కోటేసు విజ్ఞప్తి చేశాడు.

తన భర్త జీవనోపాధికి ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ప్రమాదవశాస్తు మరణించాడని... తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని తనకు జీవనోపాధ లేదని కుమారుల విద్యభఇవృద్ధకి సాయం చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం గూట్లపాడు గ్రామానికి చెందిన తిరుమాని అనంత లక్ష్మి విన్నవించారు.

మాచర్ల నియోజకర్గం కంభంపాడు గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త మరో పెళ్లి చేసుకోవడానికి తనను విడాకులు ఇవ్వాలని ఇబ్బంది పెడుతున్నాడని... దానిపై కేసు కోర్టులో ఉందని... అధికారులు నాయకులకు డబ్బులు ఇచ్చి మేనేజ్ చేస్తున్నాడని. తనకు న్యాయం చేయాలని మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తుతున్న అర్జీలను చూస్తుంటే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని స్పష్టం అవుతోంది. భూ సమస్యలు, పింఛన్ సమస్యలు, రోడ్ల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసులు, బిల్లులు రాని వారు, ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, ఆడబిడ్డలపై హత్యాచారాలు హత్యలు, ఇలా వందల సంఖ్యలో వినతులు వస్తుండటంతో టీడీపీ నేతలు వాటిని ఓపిగ్గా వింటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

BUY / SELL CAPITAL
AMARAVATI CRDA
LPS PLOTS
9440662699

# అరబ్బులు-ఆడు జీవితం - కవి కరీముల్లా సామాజిక వ్యాసం

ఇస్లామియా ఖలీఫా హజ్రత్ ఉమర్ (రజి ) ఈజిప్టు వెళ్తున్నప్పుడు తను ప్రయాణించే ఒంటెపై ఎక్కువ భారం మోపటం ఇష్టం లేక తన వద్ద పనిచేసే ఒంటెను లాగే సేవకునితో నీవు కొద్ది దూరం ఒంటెను నడిపించు,నేను కొద్ది దూరం ఒంటెను నడిపిస్తాను,నేను నడిపేటపుడు నీవు ఒంటెపై కూర్చో అని పురమాయిస్తారు..అలా సాగిన ఆ ప్రయాణంలో ఈజిప్టు సరిహద్దులు వద్దకు చేరేసరికి సేవకుడు ఒంటెపై కూర్చుని ఉంటాడు.ఖలీఫా ఉమర్ ఒంటె లాగుతుంటారు.అక్కడ వేచి ఉన్న ప్రజలు ఒంటెపై కూర్చుని ఉన్నది సేవకుడని,సేవకుని స్థానంలో ఉన్నది ఖలీఫా అని తెల్సుకుని ఆశ్చర్యపోతారు.మరొక సందర్భంలో అల్సిపోయి విశ్రమించిన సేవకునికి కాళ్లు వత్తుతూ సేవ చేస్తారు.ఇది హజ్రత్ ఉమర్ రజి లో ఇస్లాం తెచ్చిన మార్పు...ఎవరీ ఉమర్ రజి ? ఇస్లాం స్వీకరణకు పూర్వం అత్యంత కర్కోటకుడిగా పేరొందిన ఉమర్ –ఇస్లాం స్వీకరించాక అత్యంత దయామయునిగా,ఇస్లామియా చరిత్రలోనే గొప్ప పాలకునిగా పేరుగాంచారు.మహాత్మా గాంధీ ఓ సందర్భంలో "హజ్రత్ ఉమర్ రజిఅల్లాతాలన్హా వంటి వారు ఈ భూమండలాన్ని పాలిస్తే మానవాళిలో సుఖశాంతులు వర్ధిల్లుతాయని అన్నారంటే ఉమర్ రజి ఏమిటో అర్థమౌతుంది...వీరంతా అరబ్బులే.

ఇస్లాం అరబ్బులలో లేని కాలంలో అరబ్బులు ఎలా ఉండేవారు ?జూదం, వ్యభిచారం, మద్యపానం,హింస సర్వసామాన్యమైన సమాజం.ఒక జాతి వానికి చెందిన ఒంటె దారి తప్పి వేరే జాతి వానికి చెందిన పొలంలో మేత మేస్తే రెండు జాతులు యుద్ధం చేసుకుని వేల మంది మరణించారు.తమకు ఆడపిల్లలు జన్మిస్తే అవమానం గా భావించి ఎడారిలో సజీవంగా పాతిపెట్టే మూరు లతో నిండిన సమాజం.ఇలాంటి సమాజంలో జన్మించిన దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ప్రేమ,దయ, కారుణ్యం వైపుకు నడిపారు.విద్యను,విజ్ఞాన్వేషణను ప్రోత్సహించి



వారిని ఆధునిక యుగం వైపుకు నడిపారు. అందుకు హజ్రత్ ఉమర్ రజిఅల్లాతాలన్హాలో వచ్చిన మార్పు ఒక ఉదాహరణ మాత్రమే. అయితే అరబ్బులంతా ఇలాంటి వారేనా?వారిలో క్రూరులు, మానవత్వం లేనివారు ఉండరా?అసలు ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ మంచి వారు,చెడ్డ వారు ఉ ఒటారు.చెడ్డ వారిని ఉదాహరణగా చూపి ఒక జాతిని పూర్తిగా చెడ్డవారిగా నిర్ధారించడం సమంజసమేనా ?అలాగని నేను అరబ్బుల్ని సమర్ధించటం లేదు.అరబ్బులేమీ ఆకాశం నుండి ఊడిపడలేదు.పవిత్ర ఖుర్ఆన్ మానవులంతా సమానులే అంటోంది.ఒక జాతిని దైవజనులుగా ఇస్లాం చెప్పదు.ప్రపంచానికి విజ్ఞాన శాస్త్రాల్ని, తాత్విక దృక్పథాన్ని అందించిన అరబ్బులు ఈ రోజెందుకు విమర్శించబడుతున్నారు.(అందరూ కాదు )కారణం వారు ఇస్లాంను కేవలం తమ ప్రార్ధనలకు మాత్రమే పరిమితం చేసుకున్నారు.ఆయిల్ బావులతో ఇబ్బడిముబ్బడిగా వచ్చిన సంపదతో ఇస్లాం ప్రబోధించిన విద్య,విజ్ఞాన్వేషణలకు దూరమయ్యారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి దాసోహులైన అరబ్బు రాజులు పాలకుని ప్రజలే ఎన్నుకోవాలనే ఇస్లామియా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నేటి ఆధునిక ప్రజాస్వామిక యుగంలో సైతం అనువంశిక రాజరికాన్నే పాటిస్తున్నారు..వీరి విశ్వాసరాహిత్యంలో లోపాల్ని గమనించిన యూరోపియన్ సామ్రాజ్యవాదులు వీరిని షియాలుగా,సున్నీలుగా చీల్చి ఒకరిపై ఒకరికి విబేధాలు కల్పించి యుద్ధాలు ఎగదోస్తున్నారు..భారత దేశంలోని హైదరాబాద్ వంటి పేద బస్తీల్లో నిఖా పేరుతో కొంతమంది అరబ్బు విలాసపరులు సాగిస్తున్న దుర్మార్గాలను నా కవిత్వంలో ఎప్పుడో ప్రశ్నించాను.

" పాతబస్తీ మఖ్మల్కా పట్టా
పైసాతో నిఖా నామా
నెత్తురు పల్చబడ్డాక తలాఖ్
నామా
యా అల్లాహ్ హమ్ కో మాఫ్
కర్నా"

ఇక ఆడు జీవితం సినిమా గురించి జరుగుతున్న చర్చ గురించి మాట్లాడుకుందాం.నేనా సినిమా చూడలేదు.ఆ సినిమాలో చూపించారని చెప్తున్న ఉదంతాలన్నీ అబద్ధాలేమీ కావు.అరబ్బులంతా దయామయులేమీ కాదు.అందులోనూ శ్రమదోపిడీ చేసే తత్వం, క్రూరత్వం నిండిన యజమానులుండటం అసహజమేమీ కాదు.ఆ మాటకొస్తే ప్రపంచంలోని ఏ జాతికి ఇటువంటి మినహాయింపులేమీ లేవు.కానీ అరబ్బు యజమానులు తమ వద్ద పనిచేసే వారిపై సాగించే దుష్ప్రవర్తనకు మూలం వారు సరియైన ఇస్లామియా జ్ఞానానికి దూరం కావటమే.ఇస్లామియా అవగాహన ఉన్నవారు హజ్రత్ ఉమర్ రజిఅల్లాతాలన్హాలా తమ ఆచరణను మార్చుకుంటారు.అలా లేని వారు క్రూరుడైన అబూజహల్ లా జీవిస్తారు....

దశాబ్దాలుగా పాలస్తీనియన్లను లక్షలమందిని చంపుతూ ఇజ్రాయెల్ సాగించిన,సాగించే మారణకాండకు మొత్తం యూదుల్ని నిందించటం,రెండు ప్రపంచ యుద్ధాలలో కోట్ల మంది ప్రజల్ని మట్టుబెట్టిన అమెరికా,తదితర యూరోపియన్లను సాకుగా చూపి మొత్తం యూరోపియన్లను,వారి మతాన్ని నిందించగలమా ?మయన్మార్లో రోహింగ్యలపై బుద్ధిస్టులు అని భావించుకునేవారు సాగించిన హింసకు బౌద్ధం కారణమా?ఏదో ఒక సాకుతో నిరంతరం ఇస్లాంపై సాగించే దుష్ప్రచారం వల్ల ఇస్లాంకు వచ్చిన నష్టం ఏమీ లేదు..కాకపోతే మన అసహనం బయట పడుతుందంతే...

## వలంటీర్ల విషయమై ప్రభుత్వం చేస్తున్న కసరత్తులో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి..

**రాజధాని వార్తలు, అమరావతి:** వలంటీర్ల ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం చేస్తున్న కసరత్తులో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాను ఏర్పాటు చేసిన వ్యవస్థను కూడా నాటి సీఎం జగన్ విపరీతంగా నిర్లక్ష్యం చేసినట్టు కొత్త ప్రభుత్వం గుర్తించింది. గత ఏడాది ఆగస్టులోనే వలంటీర్ల వ్యవస్థ రద్దయిపోయింది. తాను అధికారంలో ఉన్నప్పుడే వలంటీర్ల వ్యవస్థకు కాలపరిమితి ముగిసినా నాటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టించుకోలేదు. వలంటీర్ల కొనసాగింపుపై ఎలాంటి నిర్ణయం గత జగన్ సర్కార్ తీసుకోలేదు. గతేడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది మే వరకూ అక్రమంగానే వలంటీర్లు పని చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల్లో 1,53,908 మంది వలంటీర్లున్నారు. ఈ ఏడాది మార్చి-మే కాలంలో 1,09,192 మంది వాలంటీర్ల రాజీనామా/తొలగించనున్నారు. ప్రస్తుతమున్న వారితో నెలకు రూ. 10 వేల గౌరవ వేతనం చెల్లించాలంటే ఎంత మేరకు ఖర్చు అవుతుందనే అంశంపై సర్కార్ లెక్కలేస్తోంది. వలంటీర్ల గౌరవ వేతనం నిమిత్తం ఏటా రూ. 1848 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా.

సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోంది. గత నెలతో పాటు ఇవాళ కూడా సచివాలయ ఉద్యోగులు సమర్థవంతంగా పింఛన్లు పంపిణీ చేశారు. దీంతో ఇక నుంచి వారితోనే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించవచ్చని, అందుకోసం అదనంగా సిబ్బంది అవసరం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏ మాత్రం పని అనేదే లేకుండా ఖాళీగా ఉన్న వలంటీర్లకూ టీడీపీ కూటమి ప్రభుత్వం జీతాల బిల్లులు పెడుతుండటంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొందరు వలంటీర్లు రాజీనామా చేశారు. మరికొందరు మాత్రం చంద్రబాబు ప్రభుత్వం కొనసాగిస్తుందన్న ఆశతో అలాగే ఉన్నారు. వారికి ప్రభుత్వం ఎలాంటి జాబ్‌చార్ట్‌నూ అప్పగించలేదు. పైగా వలంటీర్లంతా సచివాలయాలకు హాజరు కావాలన్న నిబంధనలు కూడా వారికి పెట్టలేదు. అయినా.. వారికి జీతాలు చెల్లించేందుకు అధికారులు బిల్లులు పెట్టారు. ఇప్పటికే పని చేయకుండానే రెండో నెల జీతం తీసుకుంటున్నారు.

## సీఐడీకి మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్ అగ్ని ప్రమాదం కేసు

అమరావతి/అన్నమయ్య జిల్లా: తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్నిప్రమాదం ఘటన కేసు దర్యాప్తును సీఐడీకి అప్పగించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి రెండు మూడ్రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బుధవారం నాడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఉన్నతాధికారుల సమీక్షలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అగ్నిప్రమాదం ఉద్దేశపూర్వకంగా జరిగిందని ఇప్పటికే పోలీసులు నిర్ధారణకు వచ్చారు. దీనికి తోడు..
అగ్నిప్రమాదం కేసులో నిందితులు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో సమన్వయం కోసం సీఐడీ దర్యాప్తు ఇవ్వడం మేలని ప్రభుత్వం భావించింది. మరీ ముఖ్యంగా.. ఈ కేసులో భూ సంబంధిత బాధితులందరికీ న్యాయం చేయాలని.. ఎవరికీ అన్యాయం జరగడానికి వీల్లేదని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

**ఇప్పుడిప్పుడే..!**

ఇదే సమీక్షలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ.. బాధితులు అంత మంది ఉంటారని, సాక్ష్యాధారాలతో తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తారనే విషయాన్ని అస్సలు ఊహించలేదని.. తాను ఇచ్చిన ఒకే ఒక్క సందేశానికి అనూహ్య స్పందన వచ్చిందని చంద్రబాబుకు నిశితంగా వివరించారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. ఈ మొత్తం ఘటనలో గత ప్రభుత్వంలో వ్యవహరించిన కొందరు పెద్దలు ప్రమేయానికి సంబంధించిన అంశాలన్నీ ముడిపడి ఉన్నాయని ఇప్పుడిప్పుడే తేలుతోంది. అందుకే ఇక ఈ కేసును సీఐడీకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తానికి చూస్తే.. ఈ కేసు అతి త్వరలోనే తేలిపోనుందని మాత్రం చెప్పుకోవచ్చు.

**ఎవరా 8 మంది..!**

ఇదిలా ఉంటే.. ఈ కేసుకు అనుసంధానంగా మరో ఎనిమిది కేసులు నమోదు చేసినట్లు కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ ఎనిమిది కేసులు ఏమిటి..? ఎవరి మీద నమోదు చేశారు..? అన్న ప్రశ్నలు మదనపల్లె ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈనెల 21వ తేదీ రాత్రి మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో ఫైళ్ల దహనం సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. సీఎం చంద్రబాబు ఆదేశాలతో డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ స్వయంగా వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించిన విషయం విదితమే. దీనిపై సీఐడీ సహకారంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు.

**అదే జరిగితే..?**

ఈ క్రమంలో డీఐజీ ప్రవీణ్ మదనపల్లెలో ఇచ్చిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఇంట్లో ఉండకూడని పత్రాలు దొరికినట్లు, ఆయనపై కేసు నమోదు చేశామని చెప్పారు. దీంతో పాటు 52 మందిని విచారించగా, అందులో 15 మంది అనుమానితులను విచారించి సోదాలు చేశామన్నారు. వారి వద్ద ఉండకూడని కీలకపత్రాలు స్వాధీనం చేసుకుని ఎనిమిది కేసులు నమెదు చేశామన్నారు. వాస్తవంగా ఏదైనా నేరం జరిగితే ఆ నేరం చేసిన వ్యక్తులతో పాటు వారికి సహకరించిన, సాక్ష్యాలు, ఆధారాలు చెరిపేందుకు, దాచిపెట్టేందుకు ప్రయత్నించిన వారిపై కూడా కేసు కాస్పరసి సెక్షన్ 120–బి (కూడగట్టుకుని నేరం చేసిన) కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఫైళ్ల దహనంపై మదనపల్లె వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 135/2024 కింద నమోదైన కేసుకు, ఈ ఎనిమిది కేసులు కూడా తోడవుతాయనే కొందరు న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదే జరిగితే 15 మంది అనుమానితుల్లో ఎవరిపై ఎనిమిది కేసులు నమోదు చేస్తారో అని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# ఏపీలో ప్రభుత్వ ప్రేరేపిత హింస జరుగుతోంది

**వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత పేర్ని నాని**

**రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది**

**రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం**

**సుబ్బారాయుడు అనే వ్యక్తిని చంపేసినా పట్టించుకోలేదు**

**పోలీసు వ్యవస్థ అంతా పాత డీజీపీ, పాత ఐజీ చేతిలో ఉంది**

**వైయస్ఆర్‌సీపీ హయంలో అందరికీ న్యాయం చేయాలని కలెక్టర్లతో వైయస్ జగన్ చెప్పారు**

**చంద్రబాబు మాత్రం మాది పొలిటికల్ గవర్నెన్స్ అని బాహాటంగానే చెబుతున్నారు: పేర్ని నాని ఫైర్**

తాడేపల్లి: ఏపీలో కూటమి ప్రభుత్వంలో హింస రోజురోజుకు పెరుగుతోందని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. రెడ్ బుక్ రాజ్యాంగం కారణంగా పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయిందన్నారు. అలాగే, పోలీసుల ముందే దారుణాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులు ఎవరో తెలిసిప్పటికీ వారి పేర్లను బయటకు చెప్పడం లేదన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని సోమవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎప్పుడూ ఇటువంటి ఘటనలు జరగలేదు. ఏపీలో రాజకీయ ప్రేరేపిత దాడులు జరుగుతున్నాయి. ఏపీలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. ప్రభుత్వ ప్రేరేపిత హింసలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. పోలీసుల కళ్ల ముందే దారుణాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో కుట్రలతో వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలను చంపుతున్నా పట్టించుకోవడం లేదు. కనీసం ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేయడం లేదు.

ప్రాణహాని ఉందని చెప్పినా ఏ మాత్రం స్పందించడం లేదు. నంద్యాలలో టీడీపీ నేతలు మారణాయుధాలతో రోడ్లపై తిరుగుతున్నారు. ఏపీలో విచిత్రమైన పోలీస్ వ్యవస్థ ఉంది. రాజకీయ హత్యలను దుండగులు చంపేశారని ప్రచారం చేస్తున్నారు. సీతారామపురంలో అమాయకుడిని దారుణంగా హత్య చేశారు. సుబ్బారాయుడు అనే వ్యక్తిని చంపేసినా పట్టించుకోలేదు. తనకు ప్రాణహాని ఉందని నారప్ప రెడ్డి చెప్పినా పోలీసులు స్పందించలేదు. మా కార్యకర్తలను చంపుతుంటే ఈనాడు కూడా వార్తలు రాయడం లేదు. నిందితులు ఎవరో తెలిసిప్పటికీ వారి పేర్లను బయటకు చెప్పడం లేదు. ఇలాంటి ప్రభుత్వ ప్రేరేపిత హింస ఏ రాష్ట్రంలోనైనా ఉందా?. నడిరోడ్లపై హత్యలు, దాడులు చేస్తుంటే పోలీసులు కనీసం గాల్లోకి కూడా కాల్పులు జరపలేదు. కళ్ల ముందే మనిషిని చంపుతుంటే పోలీసులు ఆపలేరా? అని ప్రశ్నించారు.

ఏపీ చరిత్రలో పోలీసుల కొత్త పోకడలు ఇప్పుడు చూస్తున్నాం. బీహార్‌లో ప్రభుత్వ ప్రేరేపిత ఘటనలు జరిగేవి. రాజకీయ నేర సంఘటనలు చూస్తుంటే ఉత్తరాది రాష్ట్రాల తరహా హింస జరుగుతోంది. బీహారులో ప్రస్తుతం శాంతిభద్రతలు అమల్లోకి వచ్చాయి. కానీ ఏపీలో మాత్రం రోజురోజుకూ పెరిగిపోతోంది. పోలీసులు కూడా కూటమి నేతల చేతిలో అగౌరవపడుతున్నారు. కూటమి ప్రభుత్వ ప్రేరేపిత హింసకి పోలీసులే సాక్ష్యంగా మిగిలారు. పోలీసు వ్యవస్థ అంతా పాత డీజీపీ, పాత ఐజీ చేతిలో ఉంది. ఎవర్ని సస్పెండ్ చేయాలన్నా ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా వారిదే పెత్తనం. దేశంలో ఇంత కిరాతకంగా ప్రభుత్వ హింస ఇంకెక్కడైనా జరుగుతుందా?. శాంతిభద్రతల విషయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిలక పలుకులు పలికారు. ఇప్పుడు దారుణాలు జరుగుతున్నా వారు పట్టించుకోవడం లేదు. అధికారంలోకి వచ్చి యాభై రోజులు దాటినా వారికి రక్తదాహం తీరలేదు.

వాలంటీర్లకు పదివేలు ఇస్తానని ఎగ్గొట్టారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు కలిసి ఒక వాట్సాప్ గ్రూపు పెట్టుకోవాలని చంద్రబాబు సూచించడం దేనికి సంకేతం?.

వైయస్ఆర్‌సీపీ హయంలో అందరికీ న్యాయం చేయాలని కలెక్టర్లతో వైయస్ జగన్ చెప్పారు. చంద్రబాబు మాత్రం మాది పొలిటికల్ గవర్నెన్స్ అని బాహాటంగానే చెప్పారు. ఇలాంటి దిక్కుమాలిన దిగజారిన ప్రభుత్వాన్ని ఏపీలో చూస్తున్నాం. మేనిఫెస్టో పథకాల గురించి చంద్రబాబు కలెక్టర్లతో ఎందుకు మాట్లాడరు?. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చే నాటికి ఖజానా ఖాళీగా ఉన్నా పథకాలు ఆపకుండా ఇచ్చారు. సోషల్ మీడియాని సర్వనాశనం చేసిందే చంద్రబాబు. అలాంటి వ్యక్తి ఇప్పుడు తప్పుడు సమాచారం వస్తే కేసులు పెట్టమంటున్నారు. భట్టిప్రోలులో టీడీపీ నేతలు ఎస్ఐ చొక్కా పట్టుకున్నారు. వైయస్ జగన్ మీద విషం కక్కిన ఎల్లో మీడియా మంచిదంటా?. నిజాలు రాసే సాక్షి మీద కేసులు పెడతారంట. ఖాకీ పౌరుషం తెలుసు అని మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదు?. అక్రమ నిర్మాణాలు చేపట్టిన భవనాలను కొచ్చిన్, ఢిల్లీలో కోర్టులు కూల్చేశాయి. మరి ఆ కోర్టులను కూడా ఎందుకు తప్పు పట్టలేదు?. అసలు చంద్రబాబు నివాసం ఉంటున్న ఇల్లు అక్రమ కట్టడం కాదా?. రూల్స్‌కి విరుద్ధంగా ఉందని దాన్ని కూల్చడానికి గతంలో మీ ప్రభుత్వమే నోటీసులు ఇచ్చిందా? లేదా?. చివరికి ఆర్మీ జవాను ఇంటిని కూల్చటానికి కూడా చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వచ్చింది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# వైయస్ జగన్ ప్రభుత్వంపై పవన్, అనిత ఆరోపణలు అబద్ధం

**లోక్‌సభలో కేంద్ర హెూం శాఖ క్లారిటీ**

న్యూఢిల్లీ : వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర హెూం మంత్రి అనిత చేసిన ఆరోపణలు అబద్ధమని కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఏపీలో మిస్సింగ్ కేసులపై పవన్, అనిత చేసిన వ్యాఖ్యల్ని పచ్చి అబద్ధమని కేంద్ర హెూంశాఖ తేల్చింది. ఈ మేరకు లోక్‌సభలో టీడీపీ ఎంపీల ప్రశ్నల వల్లనే ఆ బండారం బయటపడింది.

గతంలో.. వైయస్ జగన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించే క్రమంలో పవన్ కల్యాణ్ అడ్డగోలు వ్యాఖ్యలు చేశారు. వైయస్ జగన్ పాలనలో వేల మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వాళ్లందరినీ గుర్తించి వెనక్కి రప్పించాల్సిన అవసరం ఉందంటూ ప్రకటనలు చేశారు. ఇక కూటమి అధికారంకి వచ్చాక సైతం పవన్ వాళ్లను వెనక్కి రప్పిస్తానంటూ చెబుతూ వస్తున్నారు. మరోవైపు హెూం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే వంగలపూడి అనిత సైతం అలాంటి విమర్శలే చేస్తూ వచ్చారు.

అయితే.. వైయస్ జగన్ ప్రభుత్వంపై ఈ ఇద్దరి ఆరోపణలు అబద్ధమని కేంద్ర హెూం శాఖ తేల్చింది. ఏపీలో పిల్లలు, మహిళల మిస్సింగ్ కేసుల పై లోక్ సభలో టీడీపీ ఎంపీలు లావు కృష్ణదేవరాయ, బీకే పార్థసారథిలు ప్రశ్నించారు. దీనికి కేంద్రమంత్రి బండి సంజయ్ సమాధానం ఇచ్చారు. మొత్తం ఐదేళ్లలో అదృశ్యమైన వాళ్లలో కేవలం 663 మందిని మాత్రమే ఇంకా గుర్తించాల్సి ఉన్నట్టు స్పష్టం చేశారు.

# వైయస్ జగన్ హయాంలో.. పరిమితంగానే ఏపీ అప్పులు

**ఏపీ, గుజరాత్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో తప్పనిసరి వ్యయం తక్కువే**

**ఏపీ తలసరి ఆదాయం జాతీయ సగటు కన్నా ఎక్కువ.. 2024%-%25 కేంద్ర బడ్జెట్‌పై ఎస్‌బీఐ నివేదిక వెల్లడి**

రాష్ట్రంలో గత వైయస్ జగన్ సర్కారు ఇబ్బడిముబ్బడిగా అప్పులచేసిందంటూ చంద్రబాబు బ్యాచ్ చేస్తున్న ప్రచారం అంతా అవాస్తవమని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక కుండబద్దలు కొట్టింది. ఆర్థిక సంఘం సిఫార్సుల కన్నా ఆంధ్రప్రదేశ్ వరుసగా 2022, 2023 సంవత్సరాల్లో పరిమతి కన్నా తక్కువ అప్పులుచేసినట్లు ఆ నివేదిక వెల్లడించింది.

గత మంగళవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024%-%25 కేంద్ర బడ్జెట్ విశ్లేషణాత్మక నివేదికలో ఎస్‌బీఐ ఈ విషయాన్ని పేర్కొంది. వివిధ రాష్ట్రాల అప్పులు, తప్పనిసరి వ్యయాలు, సాధికారతతో కూడిన సంక్షేమ పథకాల వ్యయం, తలసరి ఆదాయాలతో కూడిన అంశాలను విశ్లే షిస్తూ ఎస్‌బీఐ ఈ నివేదికను విడుదల చేసింది.

పరిమితి కన్నా 1.4 శాతం తక్కువగా.. 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు కన్నా ఏపీ వరుసగా 2022, 2023 సంవత్సరాల్లో తక్కువగా అప్పులు చేసిందని.. అదే హిమాచల్‌ప్రదేశ్, బిహార్, పంజాబ్ రాష్ట్రాలు 2023లో 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు కన్నా ఎక్కువగా అప్పుచేసినట్లు నివేదిక తెలిపింది. ఈ సిఫార్సులతో పాటు విద్యుత్ సంస్కరణలు అమలుచేస్తున్న ఏపీకి 2022లో జీఎస్‌డీపీలో 4.5 శాతం మేర అప్పుచేయడానికి అనుమతి ఉందని.. అయితే 3.1 శాతమే నికర అప్పుచేసింది. అంటే.. పరిమితి కన్నా 1.4 శాతం మేర తక్కువగా అప్పుచేసినట్లు ఎస్‌బీఐ నివేదిక పేర్కొంది.

ఇక 2023లో జీఎస్‌డీపీలో 4 శాతం అప్పు చేయడానికి అనుమతి ఉన్నప్పటికీ ఏపీ 3.5 శాతమే నికర అప్పుచేసిందని, అంటే పరిమితి కన్నా 0.5 శాతం తక్కువగా అప్పుచేసిందని నివేదిక పేర్కొంది. జాతీయ సగటు కంటే తలసరి ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ తప్పనిసరి వ్యయాలైన పెన్షన్, వడ్డీ చెల్లింపులు, పరిపాలనపరమైన వ్యయాలు బిహార్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, జార ండ్, పశ్చిమ బెంగాల్ రాజస్థాన్ రాష్ట్రాల్లో చాలా ఎక్కువగా ఉందని నివేదిక వెల్లడించింది.

అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, తెలంగాణ, హరియాణాల్లో పెన్షన్లు, వడ్డీలు, పరిపాలనపరమైన తప్పనిసరి వ్యయం తక్కువగా ఉందని తెలిపింది. అంతేకాక.. ఏపీ తలసరి సగటు ఆదాయం జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉందని, ఈ పరిణామం అత్యంత అనుకూలమైనదిగా నివేదిక వ్యాఖ్యానించింది.

## 50 రోజుల్లోనే విద్యా వ్యవస్థ నిర్వీర్యం

మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్
టీడీపీ కూటమి ప్రభుత్వ నిర్ణయాలు అస్తవ్యస్తం
ప్రభుత్వ బడులపై ప్రభుత్వం భిన్నమైన నిర్ణయాలు
టోఫెల్ శిక్షణను రద్దు చేయడం అతి హేయం
పేద విద్యార్థులకు దీని వల్ల తీరని అనర్థం
నాడు ఇంగ్లిష్ మీడియమ్‌నూ వ్యతిరేకించారు
కోర్టులనూ ఆశ్రయించి అడ్డుకోవాలని చూశారు
ఇప్పుడూ పేద విద్యార్థుల ఉత్తమ విద్యపై ద్వేషం
నాడు-నేడుతో గవర్నమెంట్ స్కూళ్లను మార్చాం
ఆ పనుల్లో అవినీతి అంటూ అసత్య ఆరోపణలు
దాన్ని కూడా ఆపాలనుకోవడం అత్యంత దుర్మార్గం
స్కూళ్లకు మేం చేసిన మంచి కనబడకూడదన్న ద్వేషం
అమ్మ ఒడి' పేరు మార్చి 'తల్లికి వందనం' అన్నారు
ఇంట్లో పిల్లలందరికీ ఇస్తామంటూ ఊదరగొట్టారు
అధికారంలోకి వచ్చాక ఎప్పటిలా మాట తప్పారు
ఇప్పుడు ఆ పథకానికి మంగళం పాడారు
ఈ ఏడాది అమలు లేదంటూ ప్రకటించారు
అర్థం లేని కారణాలు సాకుగా చూపుతున్నారు
దీంతో చిన్నాభిన్నం కానున్న స్కూళ్ల నిర్వహణ
ఇప్పటికే హైస్కూళ్ల నుంచి విద్యార్థుల టీసీలు
విద్యా రంగంలో హామీలన్నీ అమలు చేయాలి
లేకపోతే ప్రజల పక్షాన గట్టిగా నిలదీస్తాం
విద్యా వ్యవస్థను కచ్చితంగా కాపాడుకుంటాం
ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టీకరణ

తాడేపల్లి: టీడీపీ కూటమి ప్రభుత్వం గత 50 రోజుల్లో తీసుకుంటున్న అనేక నిర్ణయాలను చూస్తే.. ముఖ్యంగా విద్యా రంగంలో తీసుకున్న నిర్ణయాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా అస్తవ్యస్తంగా ఉన్నాయని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. తమ హయాంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారేలా, సంస్కరణలు తీసుకొస్తే వాటిని నీరుగార్చే విధంగా ఈ ప్రభుత్వం ప్రకటనలు చేస్తోందని ఆయన ఆక్షేపించారు.

పేద, మధ్య తరగతి పిల్లలు, బడుగు, బలహీనవర్గాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం భిన్నమైన నిర్ణయాలు తీసుకుంటోందని, ఇదే విషయాన్ని అసెంబ్లీలో కూడా చెప్పారని, వాటిలో కొన్ని ఆందోళన కలిగిస్తున్నాయని మాజీ మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విషయానికి వస్తే.. కూటమి పార్టీలు ముందు నుంచి కూడా అందుకు వ్యతిరేకంగానే ఉన్నాయన్న ఆయన, ఆనాడు కోర్టుల ద్వారా దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడూ వారు అదే ధోరణిలో ఉన్నారని చెప్పారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699


# ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి స్థానంలో ఉండాలి

- **గత ప్రభుత్వ వేధింపులతో రాష్ట్రానికి చెందిన పెట్టుబడిదారులు కూడా పక్క రాష్ట్రాలకెళ్లారు**
- **పెండింగ్ లో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి**
- **రాష్ట్రంలో విద్యుత్ కోతలు కనిపించకూడదు**
- **చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తాం... ఈనెల 7న చీరాలలో చేనేత దినోత్సవం నిర్వహణ**
- **కలెక్టర్ల సమావేశంలో ఆయా శాఖలపై సీఎం చంద్రబాబు కామెంట్స్**

అమరావతి : పెండింగులో ఉన్న రైల్వే క్రాసింగ్ లు, ప్లై ఓవర్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలి.

- 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి యేడాది తప్ప మిగతా 4 ఏళ్లు మొదటి స్థానంలో ఉన్నాం.
- రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి ఎక్కువగా కాలయాపన జరుగుతోంది. అడవులు తవ్వుకుపోయినప్పుడు స్తబ్దుగా ఉన్నారు...రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు.
- పరిశ్రమలకు కేటాయించాల్సిన భూములను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారు.
- ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయి.
- పోర్టుల నిర్మాణంలో టీడీపీ హయాంలో పీపీపీ తీసుకొస్తే గత ప్రభుత్వం ఈపీపీ విధానం తీసుకొచ్చింది.
- పోర్టులు త్వరితగతిన పూర్తవ్వాలి. 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి. 4 కొత్త పోర్టులు వస్తున్నాయి.
- మరో 3 విమానాశ్రయాలు వస్తాయి...మొత్తం 10 ఎయిర్ పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలి.
- ఈజ్ ఆఫ్ డూయింగ్ లో నెంబర్ వన్ గా ఉండాలి.
- గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ఏ ప్రాజెక్టైనా ఆసల్యం అయితే ఖర్చు అదనం అవుతుంది.
- గతంలో పీపీఏలు రద్దు చేశారు. పీపీఏ లు రద్దు చేసినందుకు ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది.
- రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండకూడదు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. కొరత విద్యుత్ ను అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. కానీ తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలతో మళ్లీ కోతలు వచ్చాయి.
- విద్యుత్ ఆదాకు కూడా ప్రాధాన్యం ఉండాలి. పవర్ కొరత ఉన్న చోట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాట్లు చేయాలి. పగటి పూటే రైతులకు విద్యుత్ అందించాలి. విద్యుత్ వాహనాలు వినియోగం పెరగాలి.
- గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులకు నిధులు ఖర్చు చేయలేదు. రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వలేదు.
- రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులకు సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా నాకు రాకూడదు.
- హ్యాండ్లూమ్స్ ను ప్రమోట్ చేయాలి. ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవాన్ని చీరాలలో నిర్వహిస్తాం.
- టాటా సంస్థతో మంగళగిరి చేనేతలు ఒప్పందం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నారు...అలాంటి మోడల్ రావాలి.

# పల్లెర్లమూడి గ్రామానికి చెందిన బాలికపై జరిగిన సంఘటన

ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ మండలం పల్లెర్లమూడి గ్రామానికి చెందిన బాలికపై జరిగిన సంఘటన పట్ల రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఈ సంఘటనకి పాల్పడిన వ్యక్తిని తక్షణం అరెస్ట్ చేసి తీవ్రంగా శిక్షించాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. అవసరమైతే జాగిలాలను దింపి తక్షణం నిందితులను పట్టుకోవాలని మంత్రి ఆదేశించారు.

సంఘటన జరిగిన విషయాన్ని తెసులుకొన్న వెంటనే అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి అవసరమైన తక్షణ సహాయం అందించాలని మంత్రి ఏలూరు జిల్లా కలెక్టర్, ఏలూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. బాలికకు అవసరమైన వైద్యాన్ని తక్షణం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం రాత్రి 11, 12 గం.ల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తల్లిదండ్రుల మధ్యలో పడుకున్న నాలుగు సంవత్సరాల పాపను తీసుకుని పామాయిల్ తోటలో వదిలేయడం జరిగింది.

గ్రామంలోని ఒక పెద్దాయన రాత్రి రెండు గంటల సమయంలో పాపను గుర్తించి వాళ్ళ తల్లిదండ్రులకు అప్పజెప్పి పోలీసులు సమాచారం ఇచ్చి నూజివీడు హాస్పిటల్ కు తరలించడం జరిగింది.అక్కడ నుండి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలియజేసారు.


BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS 9440662699



BUY / SELL CAPITAL AMARAVATI CRDA





Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan